జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 24 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబరు 23, ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

మిగతా 2 లో...




# బీట్ ఆఫీసర్ల... బరితెగింపు..



2 లో..

- పినపాక అటవీ బీట్ ఆఫీసర్ల వసూళ్ల పర్వం
- పోడు సాగు కోసం లంచం తప్పనిసరి!
- ఎకరాకు వేల రూపాయల వసూళ్లు
- కేసుల బెదిరింపులతో గిరిజనులపై బీభత్సం
- డబ్బు లేకపోతే కోళ్లు, మేకలు అయినా ఓకే..
- ఫోన్ పే, గూగుల్ పేలోనూ లంచాల లావాదేవీలు..
- అక్రమ రాయుళ్లకు ఉన్నతాధికారుల అండ?
- ప్రజాజ్యోతి బహిర్గతంతో అటవీ శాఖలో కలకలం

"పినపాక అటవీ బీట్ ఆఫీసర్లు అమాయక గిరిజనుల చెమటను పీల్చేస్తూ వసూళ్ల బీభత్సం సృష్టిస్తున్నారు. పోడు భూముల్లో సాగు చేసుకోవాలంటే ఎకరాకు రూ.2000–రూ.3000 చెల్లించకపోతే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. డబ్బుతో పాటు కోళ్లు, మేకలు బలవంతంగా లాక్కుంటూ గిరిజన హక్కులను కాలరాస్తున్నారు. అంతే కాకుండా ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ లావాదేవీల ద్వారానూ ముడుపుల దందా సాగుతున్న ఆధారాలు బయటపడటంతో ఫారెస్ట్ సిబ్బంది ఎంత బరితెగించారో స్పష్టమవుతోంది. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల కను సైగల్లోనే జరుగుతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజా జ్యోతి కథనాలతో ఈ బరితెగింపు బహిర్గతమవడంతో అటవీ శాఖలో కలకలం చెలరేగింది."

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం

మిగతా 2 లో...

## సింగరేణి సంఘాల్లో ఉద్రిక్తత...

- ఆరోపణలు, నిరసనలతో ముదురుతున్న సంఘ పోరు
- ఏఐటీయూసీ v/s ఐఎన్టియుసి వార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మిక సంఘాల మధ్య విభేదాలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. కార్మికుల అసలు సమస్యలను చర్చించి పరిష్కారం చూపాల్సిన చోట, ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రతియారోపణలతో తగవులు పెట్టుకోవడం పరిస్థితిని సంక్లిష్టం చేస్తోంది. తాజాగా జరిగిన కొన్ని సంఘటనలు ఈ అంతర్గత పోరుకు మరింత బలాన్నిచ్చాయి. సింగరేణి సీఎండి స్థాయిలో జరగాల్సిన స్ట్రక్చర్ మీటింగ్కు కార్మికులు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. అయితే ఆ మీటింగ్ ను కొన్ని కారణాలవల్ల గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ ప్రతినిధులు, గౌరవాధ్యక్షుడు




మిగతా 2 లో...

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి...)

అధికారులను ఆదేశించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్ స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు, విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటదశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనిమీయ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, ఎన్ సి సి శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని, మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.మంగళవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషిచేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి,నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్, తదితరులు ఉన్నారు.






# బీట్ ఆఫీసర్ల... బరితెగింపు..

- పినపాక అటవీ బీట్ ఆఫీసర్ల వసూళ్ల పర్వం
- పోడు సాగు కోసం లంచం తప్పనిసరి!
- ఎకరాకు వేల రూపాయల వసూళ్లు
- కేసుల బెదిరింపులతో గిరి జనులపై బీభత్సం
- డబ్బు లేకపోతే కోళ్లు, మేకలు అయినా ఓకే..
- ఫోన్ పే, గూగుల్ పేలోనూ లంచాల లావాదేవీలు..
- అక్రమ రాయుళ్లకు ఉన్నతాధికారుల అండ?
- ప్రజాజ్యోతి బహిర్గతంతో అటవీ శాఖలో కలకలం

"పినపాక అటవీ బీట్ ఆఫీసర్లు అమాయక గిరిజనుల చెమటను పీల్చేస్తూ వసూళ్ల బీభత్సం సృష్టిస్తున్నారు. పోడు భూముల్లో సాగు చేసుకోవాలంటే ఎకరాకు రూ.2000-రూ.3000 చెల్లించకపోతే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. డబ్బుతో పాటు కోళ్లు, మేకలు బలవంతంగా లాక్కుంటూ గిరిజన హక్కులను కాలరాస్తున్నారు. అంతే కాకుండా ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ లావాదేవీల ద్వారానూ ముడుపుల దందా సాగుతున్న ఆధారాలు బయటపడటంతో ఫారెస్ట్ సిబ్బంది ఎంత బరితెగించారో స్పష్టమవుతోంది. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల కను సైగల్లోనే జరుగుతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజా జ్యోతి కథనాలతో ఈ బరితెగింపు బహిర్గతమవడంతో అటవీ శాఖలో కలకలం చెలరేగింది."

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ■ బలవంతపు వసూళ్లు..

పినపాక మండలంలోని పలు గ్రామాల్లో గిరిజనులు తరతరాలుగా పోడు సాగు చేసుకుంటూ జీవనాధారం పొందుతున్నారు. కానీ ఇటీవల కాలంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఈ సాగును బలవంతపు వసూళ్ల మార్గంగా మార్చేశారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూములు దున్నుకోవాలంటే ముందే లంచం కట్టకపోతే కేసులు పెడతామని బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. వ్యవసాయానికి పొలంలో అడుగు పెట్టాలంటే ప్రతి ఎకరాకు రూ.2000 నుండి రూ.3000 చెల్లించాల్సిందేనని వాపోతున్నారు. ట్రాక్టర్ తో దున్నాలన్నా, చెట్లు నరుకాలన్నా ముందే ముడుపులు తప్పనిసరిగా కట్టాలని బీట్ ఆఫీసర్లు ఒత్తిడి చేస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు ఇవ్వలేని పక్షంలో కోళ్లు, మేకలు కూడా వసూలు చేస్తున్న దుస్థితి నెలకొంది. ఇది పూర్తిగా మానవ హక్కులకు, గిరిజనుల హక్కులకు విరుద్ధమని బాధితులు మండిపడుతున్నారు.

## ■ క్యాష్ లేకపోతే డిజిటల్..

పోడు భూములలో వ్యవసాయం చేసుకునే రైతుల వద్ద అధికారులకు లంచం ఇవ్వడానికి డబ్బులు క్యాష్ లేకపోతే డిజిటల్ పేమెంట్ అయినా ఓకే అని బీట్ ఆఫీసర్లు ముందుకు సాగుతున్నారు. దీంతో డిజిటల్ లావాదేవీల రూపంలో కూడా ముడుపుల దందా సాగుతున్నట్టు బయటపడింది. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వసూలు చేసిన లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్ షాట్లు కూడా గిరిజనుల వద్ద ఉన్నాయని సమాచారం. దీంతో ఈ అక్రమ వసూళ్ల వ్యవహారం ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ప్రజాజ్యోతి కథనంతో..

"అటవీ శాఖలో అక్రమ వసూళ్లు.." అనే ప్రజా జ్యోతి కథనంతో ఈ దోపిడీ వెలుగులోకి రావడంతో అటవీ శాఖలో కలకలం రేగింది. గిరిజన రైతుల కష్టాన్ని లంచం రూపంలో దోచుకుంటున్న ఈ బీట్ ఆఫీసర్ల ఉదాంతాన్ని వెలుగులోకి తెచ్చింది. అయితే ఇవన్నీ ఉన్నతాధికారుల అండతోనే ఈ బరితెగింపు సాగుతోందనే ఆరోపణలు మండల వ్యాప్తంగా చెక్కర్లు కొట్టడంతో గిరిజనుల్లో ఈ అంశం తీవ్ర ఆగ్రహాన్నీ రగల్చుతున్నాయి. దీంతో అక్రమ వసూళ్ల రాయుళ్లను అధికారులు వెనకేసుకొవస్తరా? లేక బరితెగించిన బీట్ ఆఫీసర్లపై వేటు వేసి తమ నిబద్ధతను చాటుకుంటారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# పూలకు పూజలు చేసే గొప్ప సాంప్రదాయం

- బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీక
- మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మగా గౌరమ్మ



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. సాయంత్రం అయ్యేసరికి ఆడబిడ్డలు చక్కగా ముస్తాబై.. బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల బతుకు పండుగని,పూలకు పూజలు చేసే గొప్ప సంప్రదాయం, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచేదే బతుకమ్మ పండుగ, 9 రోజుల పాటు గ్రామాలలో ప్రతీ వీధిలో ఎక్కడ చూసినా సందడే కనిపిస్తూ ఉంటుంది. బతుకమ్మ పండుగలో మూడోరోజైన సోమవారం ముద్దపప్పు బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారు. మూడంతరాలలో చామంతి, మందార, సీతమ్మజడ, రామబాణం పూలతో బతుకమ్మను చేసి.. తామర పాత్రల్లో అందంగా అలంకరిస్తారు. శిఖరంపై గౌరమ్మను ఉంచి పూజలు చేసి అందరూ కలసి 'బతుకమ్మ' ఆడతారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేస్తారు. మూడోరోజు వాయనంగా సత్తుపిండి, పెసర్లు, చక్కర, బెల్లం కలిపి పెడతారు.



# సింగరేణి సంఘాల్లో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి...)

కూనంనేని సహా ఆ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ నిర్ణయంపై ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసీ మండిపడి, కార్మికుల ప్రయోజనాలకు కీలకమైన చర్చను బహిష్కరించడం బాధాకరమని, ఇది కార్మికులకే అన్యాయం చేస్తోందని తీవ్రంగా విమర్శించింది. అయితే ఈ విమర్శకు కండనగా ఏఐటీయూసీలోని కొందరు నాయకులు ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పై ఆరోపణల వర్షం కురిపించారు. ఆయన ఎప్పుడూ సింగరేణి భవనంలో తిరుగుతూ కార్మికుల సమస్యలకు కన్నా వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాడని, ఇతర సంఘాల కార్యక్రమాలను అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఈ ఆరోపణలను మరింత బలపరచడానికి వ్యంగ్యంగా ఒక పాటను రాసి, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పాటలో జనక్ ప్రసాద్ తీరు, అతని నిర్ణయాలపై విమర్శలు ఉండటంతో ఇరువర్గాల మధ్య చిచ్చు మరింత రగిలింది. ఈ పరిణామాలను తిప్పికొట్టేందుకు ఐఎన్టియుసీ నేతలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఏఐటీయూసీకి ప్రతీకగా దిష్టిబొమ్మను దహనం చేసి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ప్రతిస్పందనగా ఏఐటీయూసీ నాయకులు కూడా తమ వర్గీయ కార్యకర్తలను సమీకరించి, ఐఎన్టియుసీపై మరిన్ని ఆరోపణలు గుప్పించారు. నినాదాలు, ప్రతినినాదాలతో సంఘాల మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరింది. ఈ సంఘటనలతో ప్రాంతంలో ఒక రకమైన రాజకీయ కోణం కూడా వెలుగులోకి వచ్చింది. సంఘాలు ఒకరిపై ఒకరు పోరాడుతూ, కార్మిక సమస్యలన్నీ పక్కనబెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు వంటి ముఖ్యమైన అంశాలపై పోరాటం జరగాల్సిన సమయంలో, వ్యక్తిగత ఆరోపణలు.. ప్రతియారోపణలే అజెండాగా మారడం కార్మిక వర్గాల్లో అసంతృప్తి పెంచుతోంది. సాధారణ విభేదంతో మొదలైన ఈ తగాదా ఇప్పుడు కోల్డ్ వార్ వైపు దారితీస్తోంది. ఇది చివరికి సింగరేణి కార్మికులకే నష్టమని, నాయకులు తమ అహంకార పోరాటాల బదులు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కార్మిక వర్గాలు గట్టిగా కోరుతున్నాయి. ప్రస్తుతం ఈ అంశం కొంత చల్లారినట్టుగా కనిపించిన అంతర్గతంగా ఇరువర్గాల మధ్య కోల్డ్ వార్ ఇంకా నడుస్తూనే ఉంది.

# ప్రసాద్ పథకం పనులు వేగంగా పూర్తి చేయాలి

- దేవస్థానం ఈవో దామోదర్రావు వెల్లడి
- ఘనంగా రామయ్య కల్యాణం, నిత్యన్నదానంకు రూ. లక్ష విరాళం అందజేసిన హైదరాబాద్ వాసి





**భద్రాచలం, సెప్టెంబరు 23,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ప్రసాద్ పథకం కింద చేపడుతున్న రామాలయ అభివృద్ధి పనులను దేవస్థానం ఈవో దామోదర్రావు ఆలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ పథకం కింద చేపడుతున్న నిత్యన్నదాన సత్రం, భక్తుల వసతి గృహం, డార్మెట్రీ హాల్స్, వసతి గదుల సముదాయంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించడంతో పాటు ఇందుకు ఆలయ సిబ్బంది, పర్యాటక శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవస్థానం ఈవో సీసీ శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.ఘనంగా రామయ్య కల్యాణం, గోశాలకు రూ. లక్ష విరాళం అందజేసిన రామాలయంలో మంగళవారం సందర్భంగా దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేకపూజ నిర్వహించారు. అలాగే శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశ్రృచంన నిర్వహించారు. అదేవిధంగా హైదరాబాద్లోని దిల్సుక్నగర్కు చెందిన అల్లు వెంకట ఫణికిరణ్ స్వామి వారి గోశాల నిర్వహణకు రూ.1,01,116 విరాళంగా అందజేశారు.

## న్యాయవాద రక్షణ చట్టం అమలుకై రిలే నిరాహార దీక్ష



**ఇల్లందు, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారాయన్నారు. అనునిత్యం కక్షిదారుల కోసం, వివిధ వర్గాల ప్రజల కోసం పాటుపడే న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాద రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపు మేరకు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేసి నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో న్యాయవాదులపై దాడులకు పాల్పడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు వివిధ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్. మల్లికార్జునరావు, పి. బాలకృష్ణ, ఎస్. వెంకట నరసయ్య, పి. వెంకట నరసయ్య, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, పి. అనిల్ కుమార్, సిహెచ్. నవీన్ కుమార్, పి. ధనుంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటాలో కాంటాక్ట్ కార్మికులు తీరని అన్యాయం

- ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్



**టేకులపల్లి,సెప్టెంబర్23,ప్రజాజ్యోతి:** సింగరేణి వార్షిక 24–25 సంవత్సరం లోని లాభాలలో కాంటాక్ట్ కార్మికులకు 500 రూపాయలను పెంచి కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.కేవోసీలోని ఎల్ ఎస్ ఎన్ క్యాంపులో కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 5000 రూపాయలను స్పెషల్ ఇన్సెంటివ్ పేరిట లాభాల్లో వాటాను పంచిన సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొంత మెరుగ్గా ఉంటుందని కాంట్రాక్టు కార్మికులు ఆశించారని వారు అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు 500 రూపాయలు పెంచి కాంట్రాక్ట్ కార్మికులను నిరాశ పరిచిందని వారు అన్నారు.సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ ఓ బి వివిధ విభాగాల కార్మికులు శ్రమ ఎంతో ఉందని వారు అన్నారు. శ్రమకు తగ్గట్టుగా ఈ లాభాలలో వాటాను ప్రకటించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సింగరేణి కాంగ్రెస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటపై నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదగిరి, మోహన్ , రామదాస్, వీరన్న, రామ,మాన్సింగ్,రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంతాన లక్ష్మి అలంకారం



**భద్రాచలం, సెప్టెంరు 23,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం నుంచి శ్రీ దేవి శరన్ననవరాత్రోత్సవప్రయుక్త విజయదశమి వేడుకలు పాంచరాత్రగమ శాస్త్రంకు అనుగుణంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజున అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామ పారాయణం, బాలకాండ పారాయణంను వైదిక సిబ్బంది పఠించారు. రామాలయం ఆవరణలోని చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం వైభవంగా ప్రారంభమైంది. 108 మందితో సామూహిక పారాయణంను పది రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే వారికి పది రోజుల పాటు దేవస్థానం తరపున ఉచిత వసతి, భోజనంతో పాటు స్వామి వారి దర్శనం, అనుగ్రహ పత్రాలను దేవస్థానం అధికారులు అందించనున్నారు. ఆదిలక్ష్మి అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్రావు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

### ››› నేడు సంతాన లక్ష్మి అలంకారంలో అమ్మవారు...

రామాలయంలో వేంచేసి ఉన్న లక్ష్మీతాయారు అమ్మవారు నేడు సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సకల చరాచర జగత్తు అంతా ఆ అమ్మ సంతానమే. అందుకే ఆమెకు సంతానలక్ష్మి అని పేరు. ఈ రూపంలో ఉన్న అమ్మను ఆరాధిస్తే సంతానంకు సంబంధించిన అవరోధాలన్ని తొలగి సత్సంతానం, సుఖశాంతులు కలుగుతాయని శాస్త్రం. మనందరి అభీష్టాలను నెరవేర్చడానికై నేడు సంతానలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.

## న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు బిఆర్ఎస్ సంఘీభావం



**ఇల్లందు, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** న్యాయవాదుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు కోర్టు ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ న్యాయవాదులు చట్టాన్ని న్యాయాన్ని కాపాడడానికి నిలబడుతున్నప్పుడు కొన్ని దుష్టశక్తులు వారిని లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందన్నారు. న్యాయవాదులు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలేదనని, న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావటం మంచిదేనని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల న్యాయమైన పోరాటానికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబి,లలిత్ కుమార్ పాసి తదితరులు పాల్గొన్నారు.

## నాగాసీతారాములుకు అభినందనలు తెలిపిన గ్రంధాలయ చైర్మన్ వీరబాబు



**కొత్తగూడెం, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములుకు గ్రేటర్ ఎక్సలెన్సీ దక్కడం పట్ల గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు హర్షం వ్యక్తం చేశారు. సుజాతనగర్ లోని వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వీరబాబు మాట్లాడుతు పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసి ఎన్ఎస్యుఐ జనరల్ సెక్రటరీ స్థాయి నుండి టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎదిగిన తీరును ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అటు పార్టీకి ఇటు ప్రజలకు అన్ని విధాలుగా సేవలందిస్తు అందరివాడుగా పేరున్న సీతారాములు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఐదు ఐఈడీ బాంబులు నిర్వీర్యం







**చర్ల , సెప్టెంబర్ 23: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని భోపాల్పట్నం బ్లాక్ పరిధిలోని నేషనల్ పార్క్ ప్రాంతంలోని చిల్లమర్క శిబిరం నుండి బయలుదేరిన భద్రతా దళాల సంయుక్త బృందం భారీ విజయాన్ని సాధించింది. 214వ సి ఆర్ పీ ఎఫ్ బెటాలియన్, 206వ బెటాలియన్, డి ఆర్ జి , బి డి ఎస్ బృందాలు చిల్లమర్క కందలపడి అటవీ కొండ ప్రాంతాలలో ప్రాంతములో సెర్చ్ ఆపరేషన్లో ఉన్నాయి. ఈ ఆపరేషన్ సమయంలో, చిల్లమర్క నుండి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాడ్లా వైపు వెళుతుండగా, ఒక కాలువను దాటిన తర్వాత, 214వ బెటాలియన్ యొక్క బి డి ఎస్ బృందం ఐదు ఐ ఈ డి లను స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడు పదార్థాల పేలి ఉంటే, సైనికులకు పెద్ద సంఘటన జరిగి ఉండేది. భద్రతాబలగాలు అప్రమత్తత ద్వారా బి డి ఎస్ బృందం అక్కడికక్కడే అన్ని ఐ ఈ డి లను సురక్షితంగా నిర్వీర్యం చేసింది నక్సలైట్ కుట్రను భగ్నం చేసారు .

## పెద్దమ్మగుడిలో వైభవంగా 2వ రోజు శ్రీ దేవి ఉత్సవాలు



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అమ్మవారు "మంగళగౌరీ దేవి"అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కటాక్షాలు కురిపించారు.ఉదయం అర్చకులచే ప్రాతఃకాళార్చన,లక్ష్మీగణపతి అనుష్టానములు,వేదపారాయణం, నవగ్రహ జపాలు,సప్తశతి పారాయణం,శ్రీచక్రార్చన, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,రుద్రహోమం నిర్వహించగా,ప్రత్యేక కుంకుమపూజతో ఆలయం భక్తిజనులతో కిటకిటలాడింది.మధ్యాహ్నం 2 గంటలకు చండీహోమం, లక్షకుంకుమార్చన వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి,ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బాలినేని నాగేశ్వరరావుతో తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించార.

## దసరా క్రికెట్ కప్ ప్రారంభం



**భద్రాచలం, సెప్టెంబరు 23,ప్రజాజ్యోతి :** దసరా సెలవుల నేపథ్యంలో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా కప్ క్రికెట్ టోర్నమెంట్ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో క్రికెట్ క్రీడాభివృద్ధికి నిర్వాహకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నెల 29 వరకు ఈ టోర్న జరుగుతుందని, టోర్నమెంట్లో హైదరాబాద్, మహబూబ్నగర్, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం తదితర ఐదు జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోచ్ కుప్పాల చరణ్ తేజ, రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ ఎస్కే అజీమ్, నవాబ్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీలు






**టేకులపల్లి,సెప్టెంబర్23,ప్రజాజ్యోతి:** మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీ ఏరియాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మండలంలోని బోడు,సంపత్ నగర్,పాతర్ల గడ్డ గ్రామ శివారులలో మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు.చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను జల్లెడ పట్టారు.రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు.వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంటతీసుకోని రావాలని వాహనదారులకు వారు సూచించారు.అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు,వాహన పత్రాలు పరిశీలించారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసిల అస్తిత్వ పోరాటం

- ధర్మయుద్ధనికి సన్నద్ధం
- ఈ నెల 26వ తేదీ మండలంలో బైక్ ర్యాలీ
- 28వ తేది ఆదివాసిల జోడోయాత్ర
- జోడోయాత్ర,బైక్ ర్యాలీలను విజయవంతం చేయాలని ఆదివాసుల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ కల్తి సత్యనారాయణ పిలుపు



**టేకులపల్లి,సెప్టెంబర్ 23,ప్రజాజ్యోతి:** ఆదివాసీల అస్తిత్వం కోసం, హక్కులు నెరవేర్చుకునేందుకు కలిసి ముందుకు సాగుదామని, ఈనెల 28వ తేదిన చలో భద్రాచలం ఆదివాసి ధర్మ యుద్ధం మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ కల్తీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ కల్తీ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 28వ తేదీన చలో భద్రాచలం ఆదివాసి ధర్మ యుద్ధం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ చుంచు రామకృష్ణ ఆదివాసి జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వారు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాజేడు మండలంలోని లొట్టి పిట్టల గ్రామంలో జోడో యాత్ర ప్రారంభించి, ఆళ్లపల్లి, గుండాల మండలం మీదుగా 26వ తేదీన టేకులపల్లి మండలం లో పర్యటించనున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసీ యువత 26వ తేదీన సంపత్ నగర్ గ్రామంలో 12 గంటలకు బైక్ ర్యాలీగా రామకృష్ణకు ఘన స్వాగతం పలుకుతారని తెలిపారు. అక్కడి నుంచి గంగారం, కిష్టారం, కొప్పురాయి, బోడు కొత్తగూడెం గ్రామాలలో పర్యటించి బోడు గ్రామంలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీగా టేకులపల్లిలో పర్యటించి సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భోజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.అక్కడి నుంచి సాయంత్రం పాల్వంచలో నిర్వహిస్తున్న ఆదివాసి సభకు హాజరవుతారని తెలిపారు. ఆదివాసీ జాతి మేలుకై ఆదివాసి యువత, యువకులు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మాజీ సర్పంచ్ ఇరప లక్ష్మీనారాయణ,ఊకె బుచ్చయ్య, కుంజ సురేష్, గొగ్గల రమేష్, వజ్జ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక, రవాణా పోలీస్ శాఖలతో పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోలు పూర్తి స్థాయిలో పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ విధానాల ప్రకారం న్యాయమైన మద్దతు ధర పొందేలా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 1,72,937 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 26 లక్షల 56,140 క్వింటాళ్ల పత్తి దిగుబడి కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని ,2025-26 గాను పత్తికి మద్దతు ధర 8110/- ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పత్తి కొనుగోలు చేపట్టడానికి గాను సీసీ ఐ కింద ఆరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా, రైతు ఇచ్చిన పత్తి బరువును కచ్చితంగా నమోదు కావాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న వే బ్రిడ్జి లను తనిఖీ చేయాలని తూనికలు కొలతల శాఖల అధికారులను ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరగాలని ఇందుకోసం పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, వసతి, గోదాములు, తేమ పరీక్షించే యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి అమ్మే విధంగా ఎలాంటి మధ్యవర్తులు లేదా అక్రమంగా పత్తి కొనుగోలు చేసి వారి ప్రభావానికి లోను కాకూడదని కలెక్టర్ సూచించారు. పత్తి మిల్లుల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తి దిగుబడి అనంతరం పత్తి కట్టేను బయో చార్ తయారీ ఉపయోగించే విధంగా రైతులలో అవగాహన తీసుకురావాలని మిల్లర్లకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, తూనికలు కొలతలు శాఖాధికారి మనోహర్, రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు మిల్లర్లు పాల్గొన్నారు.

## సిఆర్ పీ ఎఫ్ హెడ్ క్వార్టర్స్ కు స్థల పరిశీలన

- స్థలమును పరిశీలించిన సి ఆర్ పి ఎఫ్ ఐజి



**చర్ల, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 117 లో నూతనంగా ఏర్పాటు చేయనున్న సి ఆర్ పి ఎఫ్ 81 బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ కు సంబంధించిన స్థలాన్ని సి ఆర్ పి ఎఫ్ ఐజి విపుల్ కుమార్ భద్రాచలం ఏ ఎస్ పి వికే సింగ్ తో కలసి పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏకలవ్య పాఠశాల మధ్యలో గల 117 సర్వే లోని ప్రభుత్వ గుట్ట భూమిలోని 10 ఎకరాల స్థలాన్ని సి ఆర్ పి ఎఫ్ హెడ్ క్వార్టర్స్ నిర్మాణం కొరకు 2021 లో ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలంలో త్వరలో హెడ్ క్వార్టర్స్ నిర్మించేందుకు అదికారులు సమాయత్తమవుతున్నారు. శుక్రవారం ఐజి విపుల్ కుమార్, ఏ ఎస్ పి వికే సింగ్ లు స్థలం పరిశీలించారు. తహసీల్దార్ ఎం శ్రీనివాస్, సిఐ రాజువర్మ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలం మొత్తం కలియ తిరిగారు. కార్యక్రమంలో ఎస్ ఐ నర్సిరెడ్డి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకునికి నివాళులు



**చర్ల, సెప్టెంబర్ 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ ప్రసాద్ హార్ట్ స్ట్రోక్ రావడంతో చనిపోయారు ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మంగళవారం వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి వ్యక్తిగతంగా తాను పార్టీ అండగా వుంటుంది అని అధైర్య పడకుండా వుండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ,సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ ,డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, ఎస్ టి సెల్ అధ్యక్షులు తుర్రం రవి ,కార్యదర్శి కారం కన్నారావు, బి సి సెల్ కార్యదర్శి గణేష్, మండల సీనియర్ నాయకులు గొర్ల రాజబాబు, ఏనుటి జనార్దన్, శేషు, గన్డోజు నాగరాజు, తడికల బుల్లెబాయి, గోర్స పవన్, సంతపురి సతీష్ ,మునిగేలా సాంబ, సయ్యద్ సాదిక్, లంక సాగర్ ,కేప శ్రీకాంత్, వంకాయవల సుధీర్, వినోద్, అలవల కృష్ణ, భద్రం ,ముత్యాల కిరణ్, గాడంశెట్టి కిషోర్ ,కుక్కడపు సాయి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సోను మాకు ఆయుధాలు అప్పగించాలి

- లేకుంటే పి ఎల్ జి ఏ స్వాదీనం చేసుకుంటుంది
- సోనూ అభయ్ పేరిట ప్రకటనలు ఇవ్వవద్దు
- మావోయిస్టు కేంద్ర కమిటీ లేఖ విడుదల

**చర్ల, సెప్టెంబర్ 23 :( ప్రజా జ్యోతి)** : శత్రువుకు ఆయుధాలను అప్పగించి జన జీవన స్రవంతిలో కలిసి ప్రజల ప్రయోజనాలకు ద్రోహం చేయడం తమ విధానం కాదని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ విడుదల చేసిన లేఖలో స్పష్టం చేసింది. మారిన సామాజిక పరిస్థితులకు తగినట్లుగా వెనుకంజలోని విప్లవోద్యమాన్ని పురోగమింప చేయడానికి వర్గ పోరాటాన్ని, ప్రజా యుద్ధాన్ని కొనసాగించడమే తమ కర్తవ్యం అని ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంయుక్తంగా వెల్లడైన లేఖలో స్పష్టం చేశారు. కాగా ఈ లేఖ ఈనెల 20వ తేదీన విడుదల చేయగా 22వ తేదీన జరిగిన ఎదురుకాల్పులలో లేఖను విడుదల చేసిన వారిలో ఒకరైన వికల్ప్ నారాయణపూర్ లోని అంబుజ్మెంట్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మృతి చెందడం గమనార్హం. సెప్టెంబర్ 17వ తేదీ నుండి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో తమ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ అభయ్ పేరుతో పత్రికా ప్రకటన, దానికి సంబంధించిన ఆడియో ఫైల్ విప్లవ ప్రజలకు విజ్ఞప్తి అనే ప్రకటనలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని తెలిపారు. మారిన అంతర్జాతీయ, దేశీయ పరిస్థితుల


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ
పత్రికా ప్రకటన తేది: 20.9.2025.
శత్రువుకు ఆయుధాలు అప్పగించి జనజీవన ప్రవంతిలో కలిసి ప్రజల ప్రయోజనాలకు ద్రోహం చేయడం మా విధానం కాదు.
మారిన సామాజిక పరిస్థితికి తగినట్లుగా వెనకంజలోని విప్లవోద్యమాన్ని పురోగమింపచేయడానికి వర్గపోరాటాన్ని - ప్రజాయుద్ధాన్ని కొనసాగించడమే మా కర్తవ్యం.

రీత్యా దేశ ప్రధానమంత్రి, హోం మంత్రి మొదలుకొని పోలీసు ఉన్నతాధికారుల వరకు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాలని చేస్తున్న విజ్ఞప్తి మేరకు తాము ఆయుధాలను వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామని సోను ప్రకటించారని లేఖలో వెల్లడించారు. ఇది తమ పార్టీ దివంగత ప్రధాన కార్యదర్శి బసవరాజు శాంతి చర్చల కోసం చేసిన ప్రయత్నంలో భాగమని సోను చెప్పారని తెలిపారు. సోను చేసిన ఈ ప్రకటన ఆయిన వ్యక్తిగత అభిప్రాయమని, ఈ ప్రకటనను తమ పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పూర్తిగా తిరస్కరిస్తున్నాయని, ఖండిస్తున్నాయని లేఖలో స్పష్టం చేశారు. వారిని అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులు సాయుధ పోరాటాన్ని వదిలిపెట్టాలని సూచించడం లేదన్నారు. దీనికి భిన్నంగా సాయుధ పోరాటాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ఎత్తిచూపుతున్నాయని తెలిపారు. జాతులపై, ప్రజలపై సామ్రాజ్యవాద దోపిడీ పీడనలు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. సామ్రాజ్యవాద దేశాలలో పెట్టుబడిదారీ వర్గం అక్కడి కార్మికులు, మధ్యతరగతి ప్రజానీకంపై పొదుపు చర్యల పేరుతో దోపిడీ తీవ్రతం చేసిందని పేర్కొన్నారు. బ్రాహ్మణీయ, హిందుత్వ ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ – బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని విశాల ప్రజానీకం పై సామాజిక జీవితానికి చెందిన అన్ని రంగాల్లో చేస్తున్న ఫాసిస్ట్ దాడులను ప్రతిఘించాల్సిన అవసరాన్ని లేఖలో ఎత్తి చూపారు. సాయుధ పోరాటాన్ని తిరస్కరిస్తున్న సోను తాత్కాలిక సాయుధ పోరాట విరమణ అని ప్రకటించడం మోసకారి తనమే అవుతుందని తెలిపారు. ఈ స్థితిలో సోనుకు అభయ్ పేరుతో పత్రికా ప్రకటనలు ఇచ్చే అధికారం లేదని వెల్లడించారు. పార్టీ మౌలిక పందాను, పాలసీలను తీర్మానాలకు కట్టుబడి రాజకీయ పరిణామాలపై పార్టీ వైఖరిని తెలియజేస్తూ ప్రజలకు పోరాట పిలుపునివ్వడం మీడియా ప్రతినిధి అభయ్ బాధ్యతని తెలిపారు. దీనికి పూర్తి భిన్నమైన వైఖరిని చేపట్టిన ఆయనకు అభయ్ పేరుతో ప్రకటనలు ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేశారు. కేంద్ర కమిటీ విడుదల చేస్తున్న ఈ ప్రకటనతో దండకారణ్య స్పెషల్ కమిటీ పూర్తిగా ఏకీభవిస్తుందని లేఖలో పేర్కొన్నారు. ఈ పత్రిక ప్రకటనను దండకారణ్యాల్లోని అన్ని ప్రజాసంఘాలకు ఇతర స్థానిక నిర్మాణాల వద్దకు, ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజలను ప్రజా నిర్మాణాలను విప్లవోద్యమంలో దూరంగా నిలబెట్టి రాజకీయ నిర్మాణ కృషి చేయాల్సిందిగా సభ్యులకు పిలుపునిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై దమ్మపేట పోలీసుల దండయాత్ర - రెండు లారీలు సీజ్



**దమ్మపేట, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి :** దమ్మపేట మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు దండయాత్ర నిర్వహించారు. మంగళవారం ఉదయం నాగుపల్లి గ్రామ పరిసరాల్లో పహారా నిర్వహిస్తున్న పోలీసులు రెండు లారీలను పట్టుకుని సీజ్ చేశారు. మొదటి ఘటనలో (క్రైమ్ నంబరు: 235/2025, సెక్షన్ 318(4) బీఎన్ఎస్) అ.కొండూరు మండలం, యన్టి.ఆర్ జిల్లా వలంపట్ల గ్రామానికి చెందిన డ్రైవర్ కర్లా భాస్కరరావు, హరి మోహన్ రెడ్డి యాజమాన్యంలోని లారీ (AP 26TF 6237)లో 20 టన్నుల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. రెండవ ఘటనలో (క్రైమ్ నంబరు: 236/2025, సెక్షన్ 318(4) బీఎన్ఎస్) సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా సిద్దారం గ్రామానికి చెందిన డ్రైవర్ ఆమడాల పుల్లారావు, మద్దాల శ్రీనుకు చెందిన లారీ (TS 04UE 2788)లో మరో 20 టన్నుల ఇసుకను రవాణా చేస్తూ అదుపులోకి వచ్చాడు. ఇరు లారీల్లోని ★మొత్తం 40 టన్నుల ఇసుక (విలువ రూ.40,000/-)★ను స్వాధీనం చేసుకుని, పంచనామా ఆధారంగా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా కొనసాగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని దమ్మపేట ఎస్.ఐ బి. సాయి కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

## అటుకుల బతుకమ్మ వేడుకల సంబరాలు



**పాల్వంచ(రూరల్ ), సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన, ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ ఆడుతూ ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను రెండు అంతరాలుగా పేర్చి పాటలు పాడుతూ, పెద్దమ్మతల్లి (శ్రీ కనకదుర్గమ్మ) గుడి వద్ద చుట్టూ తిరుగుతూ ఆడారు. గౌరమ్మలను ఏర్పాటు చేసి అటుకులు నైవేద్యంగా సమర్పించడంతో ఈ వేడుకను అటుకుల బతుకమ్మగా పిలుస్తారని దేవిప్రసన్న తెలిపారు. మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చుకుని తమ బతుకమ్మలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ పాటలతో, ఆటలతో గుడి ప్రాంగణం సందడి వాతావరణంగా మారింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సత్యభామ, హైమావతి, రమాదేవి, పుష్ప, వాణి, సంధ్య, అరుణ, భవాని, విద్యతో పాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోనేరు పూర్ణ, యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సకల మంత్రాలకు మూలశక్తి వేదమాత శ్రీ గాయత్రీ దేవి....

- కొలిచిన పుండరీకాక్ష, సంతోష్.. అర్చకులు శ్రీ సాయిబాబా ఆలయం
- రెండవరోజు శ్రీ గాయత్రీదేవి అవతారంలో కనకదుర్గమ్మ



**అ శ్వారావుపేట , సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** సకల మంత్రాలకు మూలశక్తిగా వేద మాతగా అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తుల కోరికలు నెరవేరుస్తున్నారని అర్చకులు కే. పుండరీకాక్ష, సంతోష్ అన్నారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు రెండవ రోజు సోమవారం శ్రీగాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం, శ్రీ కన్యకాపరమేశ్వరిణలయం, శ్రీ కోదండరామాలయం, గుర్రాల చెరువు గ్రామ శివారులో స్వయంభువుగా వెలసిన శ్రీ కనకదుర్గ ఆలయం, డ్రైవర్స్ కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంతో సహా పలు ఆలయాలలో భక్తులు అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

- పంచముఖాలతో దర్శనమిచ్చే తల్లి గాయత్రీదేవి ... పుండరీరాక్ష సాయిబాబాఅలయం అర్చకులు

ముక్త విద్రుమ, హేమ, నీల, ధవళ అనే పంచవర్ణాలతో ప్రకాశించే పంచముఖాలతో దర్శనం ఇచ్చే దేవత గాయత్రీ దేవి అనీ పుండరీకాక్ష అన్నారు. సాయిబాబా మందిరం వద్ద దేవి శరవన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు అమ్మవారి మహిమ భక్తులకు వివరిస్తూ శిరస్సుపై బ్రహ్మ హృదయములో విష్ణువు శిఖలో రుద్రుడు ఉండడం వలస గాయత్రీ దేవి త్రిమూర్త్యాంశగా వెలుగొందుతోందన్నారు. అమ్మను దర్శించుకుంటే ఆరోగ్యం. తేజస్సు, జ్ఞానం కలుగుతాయన్నారు. పూజలు అనంతరం భక్తులకు శ్రీ షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో పునుకొల్లు మనోహర్, బిందు దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంగదొడ్డి మురళీకృష్ణ, పృథ్వి, ఆనంద్ కేత ధనరాజు, సుమాదేవి, ముళ్లపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, స్వప్న, ప్రియ, శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థలకు పథకాల అప్పగింపును విరమించాలి

- ....సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు



**ములకలపల్లి, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాల్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రభుత్వ యోచనను తక్షణమే విరమించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు పని ప్రదేశాల్లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మల మధు మాట్లాడుతూ, వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలవ్వాలని, 2009 నుంచి పెండింగ్‌లో ఉన్న కార్మికుల కార్డులను యుద్ధప్రతిపాదికన రెన్యూవల్ చేయాలని, జీవో నెంబర్ 12ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించిన రూ.346 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డుకు జమ చేసి, నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఉడత రమణయ్య, గోపాల్, కమల, లక్ష్మీనారాయణ, మిడియం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25వతేదీ గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలు

**టేకులపల్లి, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి ఆదేశాల మేరకు గ్రంథాలయ పాలకుడు ఆర్. నాగన్న ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25వ తేదీన ఉదయం 11 గంటలకు తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం పత్రిక ప్రకటనలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థులు, పుస్తక ప్రియులు తప్పకుండా గ్రంథాలయానికి విచ్చేసి బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.



## కారు ఢీకొట్టడంతో లేగ దూడ మృతి

- తల్లడిల్లిన తల్లి ఆవు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** భద్రాచలం యూ బీ రోడ్ సెంటర్లో మంగళవారం ఉదయం ఓ దుర్ఘటన చోటు చేసుకుంది. రోడ్డుపై ఉన్న లేగదూడను వేగంగా వచ్చిన వాహనం ఢీకొనడంతో అది అక్కడికక్క. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది. తన లేగదూడ ప్రాణాలు కోల్పోవడంతో ఆవు విలపించిన తీరు చూసిన వారి హృదయాలు తల్లడిల్లాయి. దూడ చుట్టూ తిరుగుతూ, దానిని లేపే ప్రయత్నం చేస్తూ తల్లి ఆవు పడ్డ తపన అక్కడి వారిని కదిలించింది.ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు వాహనం నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వాహన తనిఖీలు చేపట్టిన సీఐ సతీష్



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా వాహన తనిఖీలు చేపట్టారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 నుంచి సెప్టెంబర్ 27 వరకు మావోయిస్టులు "వారోత్సవాలు" నిర్వహించడం తెలిసిందే.ఈ ఏడాది కూడా అరణ్య ప్రాంతాల్లో వారోత్సవాలు ప్రారంభమైనట్లు సమాచారం.అప్రమత్తంగామావోయిస్టులు వారోత్సవాల పేరుతో గ్రామాల్లో సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించే అవకాశముందని గూఢచారి విభాగం అంచనా వేస్తోంది.అయితే పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ –మావోయిస్టు సమావేశాలకు హాజరు కాకుండా,ఏదైనా అనుమానాస్పదగా, గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తు,ఈ వాహనం తనిఖీ కార్యక్రమం లో పాల్వంచ సీఐ సతీష్,పాల్వంచ రూరల్ ఎస్ఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడా నాయకుల దుష్ప్రచారం ఖండించిన చందా లింగయ్య దొర



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లంబాడా నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే, జాతీయ ఆదివాసి గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర తీవ్రంగా ఖండించారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, లంబాడా నాయకులు భూక్య సంజీవ నాయక్ తదితరులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావులపై విమర్శలు చేయడం అజ్ఞానానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. ఆదివాసీల పోరాటం ధర్మయుద్ధమని, దమ్ముంటే న్యాయస్థానంలో తేల్చుకోవాలని సవాలు విసిరారు. లంబాడీలు కాంగ్రెస్ ఇచ్చిన చేయూతను గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తూ, లేకపోతే ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందని లింగయ్య దొర పేర్కొన్నారు. ఘర్షణలపై జాతీయ కమిషన్ ఏర్పాటు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత పరమేశ్వరి ఆలయంలో పీవో రాహుల్ ప్రత్యేక పూజలు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** పట్టణంలోని శాంతినగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ అమ్మవారు ఒక ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తుండగా, రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ రాహుల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న అదనపు కలెక్టర్ ,శిక్షణ కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** దసరా సంబరాల్లో భాగంగా మూడవ రోజు జరుపుకునే ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ హాజరై, మహిళా ఉద్యోగులతో కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజలో పాల్గొని ఆడి, పాడారు. సంప్రదాయ ప్రకారం చామంతి, మందార, సీతమ్మ జడ, రామబాణం వంటి పూలతో మూడంతరాలలో బతుకమ్మను నిర్మించి, తామర పాత్రల్లో కళాత్మకంగా అలంకరించారు, మహిళా ఉద్యోగులు,సిబ్బంది పాల్గొని పూలతో బతుకమ్మను అందంగా అలంకరించడమే కాకుండా భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. అదేవిధంగా ముద్దపప్పు బతుకమ్మ సమర్పణ ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తుందన్నారు, అనంతరం శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ , ఇలాంటి పండుగలు ఉద్యోగుల మధ్య సఖ్యత, సామరస్య వాతావరణాన్ని పెంచుతాయని, కార్యాలయ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, వైద్య శాఖ సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలను విజయవంతనికి అందరూ కలిసి రావాలి

- ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్




**టేకులపల్లి,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** మండలంలోని గోలియాతండా పంచాయతీ కోదండ రామాలయ ప్రాంగణం నిర్వహించే బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయడానికి అందరూ కలిసి రావాలి అని ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోలియా తండ గ్రామపంచాయతీ గా ఏర్పడినప్పటి నుంచి బతుకమ్మ సంబురాలు తాజా,మాజీ సర్పంచ్ బోడ నిరోషా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించాము అని వారు అన్నారు.గతంలో,ప్రస్తుతం సొంత నిధులతో బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఎటువంటి నిధులు బతుకమ్మ సంబురాలకు రాలేదని వారు తెలిపారు. టేకులపల్లి సర్పంచ్, గోలియా తండా సర్పంచ్ లు రామాలయం వద్ద ఖర్చులు వారు పెట్టుకొని బతుకమ్మ వేడుకలు నిర్వహించుకొన్నాము అని వారు తెలిపారు. మా గ్రామ పంచాయతీకి వచ్చి మాపై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించము.మా శక్తి కొలది మేము జరుపుకుంటాము. దయచేసి ఇష్టం ఉన్న వారు వచ్చి బతుకమ్మ సంబురాలలో పాల్గొనండి. లేనిచో మీది మీరు చేసుకొండి.అని గోలియా తండా మాజీ సర్పంచ్ భర్త ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ తెలిపారు.భూక్య హరి, గూగులోత్ బిచ్చు పాల్గొన్నారు.

## తెలంగాణ అండర్-15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు తాటిగూడెం యువతి

- సభ్యురాలుగా దేవి ప్రియ ఎంపిక
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు




**కరకగూడెం, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ అండర్ –15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటి గూడెం గ్రామానికి చెందిన బాలిక రామటెంకి దేవి ప్రియ ఎంపికైంది. చదువుతు క్రికెట్ లో సత్తా సాటి,తెలంగాణ అండర్–15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపిక అవ్వడం పట్ల తల్లిదండ్రులు హ నుమ ంత రావు, ఉ మామ హేశ్ వ్రి సంతోషం వ్యక్తం పరిచారు.తండ్రికి క్రికెట్ అంటే చాలా ఇష్టం.క్రికెట్ ఆడుతూ పట్టుదలతో పోటీ పరీక్షల్లో సత్తా సాటి ఉపాధ్యాయుడు అయ్యాడు.తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా తనలో క్రికెట్ అనే ఆశ అలాగనే ఉండిపోయింది.తన కూతురున్ని దేవి ప్రియ క్రికెట్ ప్లేయర్ చేయాలని నిర్ణయించుకున్నాడు.తండ్రి ప్రోత్సాహంతో హైదరాబాద్ లో నిర్వహించిన మహిళ క్రికెట్ అండర్–15 సెలక్షన్ లో దేవి ప్రియ ఎంపికయ్యింది.హెడ్ కోచ్ సురేందర్ రెడ్డి,కోచ్ లు వెంకట్ యాదవ్,బుచ్చిబాబు,రంజి కోచ్ ఇర్ఫాన్ సైతం ప్రత్యేకంగా అభినందించారు.కరకగూడెం మండాలనికి,తెలంగాణ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.మారుమూల ప్రాంతంలో పుట్టిన దేవి ప్రియ అండర్ – 15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపిక కావడం పట్ల భద్రాద్రి జిల్లా క్రికెట్ సంఘలు,గ్రామస్తులు,రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినంధించారు.

## నూతన ఎస్సైకి స్వాగతం పలికిన పలువురు కాంగ్రెస్ నాయకులు



**టేకులపల్లి,సెప్టెంబర్23,ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ,ఎస్ఐ శ్రీకాంత్,మాజీ ఎంపీపీ భూక్యా రాధా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా సైదులు, ఖాదర్ బాబు.ఇల్లందు ఆత్మ కమిటీ డైరెక్టర్ కుంజా సాంబయ్య,టేకులపల్లి మండల ఐవైసి ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రేఖ రామచంద్రం,వజ్జ పాపయ్య, అన్నారపు రవి,ఈసం రవీందర్, జి .శ్రీనివాసరావు, పోదేం సుధీర్, చింత కళ్యాణ్,పూనెంవెంకటేశ్వర్లు, పూనెం దేవరాజు పాల్గొన్నారు.

## భద్రాచలంలో లారీ ... కారు ఢీ

- తప్పిన పెను ప్రమాదం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** స్థానిక అంబేద్కర్ సెంట ర్లో మంగళవారం రాత్రి లారీ, కారు పక్కపక్కన ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు లారీ పక్కవైపు ఇరుక్కుపోయింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని వాహనాలను పక్కకు తప్పించి ట్రాఫిక్ ను సజావుగా కొనసాగించారు. ఈ ఘటనలో కారు అద్దం ధ్వంసమైనప్పటికీ, డ్రైవర్ తో సహా అందరూ సురక్షితంగా బయటపడటం తో పెను ప్రమాదం తప్పింది.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవ వేడుకలు



**టేకులపల్లి, సెప్టెంబర్23,ప్రజా జ్యోతి:** టేకులపల్లి మండలం రాంపుర ంగ్రామ ప ంచాయ తీ లోని పాతతండా అంగన్వాడి కేంద్రంలో ప్రాజెక్ట్ సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో పోషణ అభియాన్, పోషణ మాసం, శ్రీమంతాల కార్యక్రమాలు నిర్వహించారు.గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దాని ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు.ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు, చిరుధాన్యాలు గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలి.0–5 సంవత్సరాల పిల్లలు, గర్భిణులు,బాలింతలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలోసూపర్వైజర్ బి నిర్మల,అంగన్వాడి టీచర్ అంతోటి లీలబాయ్,బర్మావత్ మంగ, రావులమ్మ, కౌసల్య, అనసూర్య,శ్రావణి, సావిత్రి,దేవి, శ్రీదేవి,బాజీ భాయ్,సునీత తదితరులు పాల్గొన్నారు.